# పాధ్యము / సాక్షాత్కారము



మహాకవి, సరస్వతీపుత్ర, పద్మశ్రీ

**పుట్టపర్తి నారాయణాచార్యులు**

# పాద్యము

తరుణాబ్జతుహిన ముక్తామాలఁ బోలునే
త్రముల దయార్ద్రబాష్పములతోడ
గంభీర భావ నిష్కలుషదీప్తులు వర్వి
యొరపెట్టి విడిచిన పరిధితోడ
నవరసాలకిసాత ప్రవిమలారుణకాంతి
నొడి గొన్నజుంజురు జడలతోడ
నావంటిపతితు లెందరినైన రక్షింపఁ
జాఁచిన యభయ హస్తంబుతోడ

యజ్ఞవేదికవలె బవిత్రారుణములు
నిండుచూపులు దిక్కులనిండి వెలుఁగ,
మాగురుస్వామి! నాపాలిమధురమూర్తి!
వచ్చినాఁడమ్మ! మాఇంటివరకు నేఁడు. 1

ఆమహాఋషి చూపులయందుఁ బొడమి
జీవకారుణ్య మెల్లడఁ జిలికనదియొ!
నామనోహరు హృదయమంటపమునందు
వేదవిజ్ఞాన దీపముల్ వెలసినవియొ! 2

పుట్టినది మొదలింత నవ్వుటకుఁగాని
భాగ్యమే లేనిఇట్టి యభాగ్యుమీఁదఁ
గరుణవారినదేమి! యొవ్వరును లేరె
పాత్రములు నీదు హృదయ సంస్పందమునకు! 3

భయము గలిగించు నొక యమావాస్యనాఁటి
వితథశర్వరిఁ బోలు జీవితమునాది,
లోకములు వెలిఁగించు చంద్రుఁడువు నీవు
ఎక్కడి ఋణానుబంధమోయీ! గూరూజి! 4

వాసనయెలేని క్షుద్రపుష్పమ్ము నెవరు
తలధరింతురు? రాలిపోవలెనెగాని,
బ్రదుకుజీకిన నాప్రేతహృదయ మెంత
ఇంపుగానందు కొంటివోయీ! మహర్షి! 5

శాక్యముని మూలవానిజర్జ రితకుటివి
పూతమొనరించెఁ దేనెదూవులను వాఁడు,
ప్రవిమలంబూన నీపాదరజము నాయ
దృష్టమున నూత్నరేఖ దరీఞ్చనది నేఁడు, 6

సద్గురూ! నాకు నానాఁటి శ్వపచునకును
సామ్మ మిసుమంతలేదు నిశ్చయము గాని,
నీవుమాత్రము పాపపఙ్కిలజగంబుఁ
పూతమొనరించు బుద్ధదేవుఁడవె, నిజము. 7

కారణము లేకయే బహిస్కారమునకుఁ
బాత్రమైనట్టి నావంటి వతితుమీఁదఁ
జచ్చుటకై జన్మమెత్తిన జదునిమీఁద
నింత నీదయ ప్రసరించు టేల? తండ్రి 8

నిండు పున్నమనాటి వెన్నెలల నడుమ
గ్రుడ్లగూబకై విలపించు కుమతు లెవరు?
నాగురూ! నీ యలౌకికానందమందుఁ
గానఁబడె నేమొ! దీనుని కరుణగాధ. 9

ఆయువంతయుఁగూడ నిరాశతోడఁ
గడిచినది-శుభాకాంక్ష యెన్నఁడును లేదుఁ
నాప్రభూ! నీవు వచ్చుట నమ్మలేను,
పుణ్యములపంట! నమ్మకపోవలేను. 10

కలవలెన హఠాత్తుగా వచ్చి పిలిచినావు
తండ్రి! పతితుని ఈ గృహాంతరమునందు,
సత్యమునువోలె నెపుడు శాశ్వతముగఁగ
నిండుచూపుల నన్ను మన్నింపవయ్య! 11

నాకలుషములు గొలువఁ మానములు లేవు.
నావ్యథల నెరిగించు వాఙ్మయములేదు,
నాకనులనీరు నిల్వ సంద్రములు లేదు,
పన్ను రక్షింపుమని పల్క నాల్కలేదు. 12

ఈ దరిద్రుని హతకుటి నెందుఁగాని-
కోమలంబైన హృదయంబుగూడలేదు,
విమలనైవేద్యమునకు దీపములు లేవు
కనులలో భక్తికిరణరేఖయును, లేదు. 13

నిన్నుఁ బూజించు నాసజనించుఁ దొలుత
నరుహఁడనెయన్న సందేహమవలఁ గలుగు
దాఁచినకరంబు వెనుక కుఁ దగ్గిరాదు-
తిగిచినకరంబు ముందుకు నెగసిపోదు. 14

పలుకరింత మటంచుఁ గొర్కెలు జనించు
నింతలో సిగ్గు నన్నావరించుకొనును,
భావశ బలత్వమునుఁ దీసివూవలేను
పూజనేయు పేరాస చంపుకొనలేను. 15

నీయెదుట నేను కైమోడ్చినిలిచినపుడు
మనసునకు ఁదోఁచు నా చిన్న తనము నాకుఁ
దనువుఁ గంపించు, గుండెలు దద్దరిల్లు,
నాయవస్థితియే పోవునా! యటంచు. 16

బాష్పపూరంబుతో నీకుఁ బాద్యమిత్తు
ననుకొనెదఁగాని, ప్రతిజలకణముగూడఁ
బరమపూతంబు-దమపేరు-పలుకదేము!

# సాక్షాత్కారము

***"దీపశిఖాసమజు వతితను, మనసజని హోసి పతంగ"***

(తులసీ రామాయణము)

*(యువతి శరీరము దీపశిఖతో సమానమైనది*
*మనసా దానియందు పతగముగా పడబోకుము )*

*(తులసీదాసు భార్య పేరు మమతాదేవి. ఆమె సౌందర్యమెంత లలితమో హృదయమంత గంభీరము. మమతాదేవి కన్నులనీడలే సమస్త ప్రపంచము "తులసి" కి! ఆమెది శరీరముతో సంబంధములేని జ్యోతిర్మయమైన ప్రేమ. ఈ రెంటి సంఘర్షణమిక్కడ వర్ణింపబడుతుంది.)*

చందురకావిపావడ నెసంగు రుచుల్సరిగంచు చీరపై
నందము చిల్కగా- గిలుకుటందెల ఝుంకృతి యుల్లసిల్లనిం
దిందిర నీలవేణిక గదించిన పూవులు నవ్వ- కాంక్షలే
క్రందుగ రూపుకట్టె ననగా - మమతాసతి నిల్చె- చెంగటన్.

నిలిచినతోడనే తనువు నెక్కొనెఁ బుల్కలు - మానసంబు ఱె
క్కలు గదలించెఁబో పసిడిగంటలు మ్రోగగ దివ్యముల్ కలల్
"తులసి" కి పచ్చిసంపెగలఁ దూపులతో వలరాజు విక్రమా
కలితుఁడు సిద్ధమై నిలిచె కాంత రణంబుచలంబుఁబెంపగన్.

గెంటసమైన చూపు గునుఁ గ్రేవలఁబాఱిన దొక్కసారి వా
ల్గంటికి-వేయి భాగ్యములు కాచినకాపయి చూచినాఁడు, కే
లంటినతోనె, లజ్జ తనువంతయుఁ బైకొనఁగా జిలుంగు ప
య్యంట నడంగిపోయినది యౌర ! విరక్తత గట్టుఁదన్నెనో !

చూచు కురంగనేత్ర మరిచూడదు- వెన్నెలగుత్తిమోవిపై
బూఁచు నొకింత నవ్వు మరి పూయదు-చెమ్మట జల్లు చెక్కిటన్
దోఁచును గొంతగొంత మరి దోపదు - ప్రేమరహస్యబోధనే
చ్ఛాచితబుద్ధి- దాని వగలన్నియు నొక్కెడఁ గుప్పవోయునో!

ఆతఁడు బల్కరించు ప్రణయార్ద్రముగా, వనజాక్షి పాలికిన్
కాతరదృష్టిపాతములె గమ్మని యుత్తర - మాసలెత్తి ప్రే
మాతురతన్ స్పృశించు మధురావయంబులువాడు-లజ్జసం
ధూతశిరస్కయై-వెనుక ద్రొక్కులు ద్రొక్కును, కాంతవింతగన్.

అధరము నంటఁబోవ వలదన్నది మోమరద్రిప్పి వెంటనే
యెదఁ గబళింపబోవఁ గరమెత్తి యదల్చిన- దా యదల్పులోఁ
బొదిగినదేమొ సమ్మతియు-పూచిన నవ్వుల నామతించెనో
యధరముఁగూడ-నాతనికి నాధ్వని పాటవ మర్థమైనదో !

బలిమినిడాసి యప్పికొన, భామిని బొమ్మలువంచి సూడిగం
బులు ఘలు ఘల్లు ఘల్లు మనఁ బూనిన సారస కోరకంబుతోఁ
జెలువుని వ్రేసె- కన్నులను జిమ్మెను బుప్పొడి-నూపురంబులున్
జెలువొలికించి నవ్వినవి చిక్కని నవ్వులు-ముక్తకంఠముల్.

కలముగ నాదుచేసినది కాంచికముట్టిన యంత-పాండితీ
విలసితమెంత నిండుకొని వెక్కసమైనదొ ! తాకులోని చ
ల్వలు నిలువెల్ల మెండుకొన వ్రాల్చిన దామె ముఖమ్ము ముగ్ధసం
వలితము నాథునంకతలి-పండినవప్పుడు ముద్దు దొంతరల్.

చలనములేదు కుట్మలిత సారసమందిర సుప్తబంభర
మ్ములకు - నభస్థలిన్ గలితముల్ చిఱుతారలు - రాత్రిసుందరీ
లలిత రోపగూహనకలాన్వితు డింకను వీవలేదు శీ
తల పవనుండు-క్రందుకొనె ధారుణినెల్లెడ శాంతి హృద్యమై.

"విషయ సుఖంబులన్ బడి, వివేకమువీడి, నశింతురేమి మా
నుష" మని మేలమాడుటకునోయన దూరపుకొండ కొమ్ములం
దుషనడతెంచె-పక్షులు ననూదితమున్బొనరించెఁ బూతమా
నసములు, నా ప్రభాత లలనాహితబోధలు రాగభంగులన్.

## "మహా మందమనసు ఖుచహసి ఐసే ప్రభుహిబిసారి"

*(రామచరితమానస్)*

(మూర్ఖపు మనసా, అట్టి రామచంద్రుని
విడచి వేఱుచోట సుఖ మన్వేషింతువా?)

*(ఒకనాటి రాత్రి ఆకాశమంతా చీకటికాటుకలు, భోరుమని గ్రుక్కత్రిప్పని వాన, మమతాదేవి పుట్టినింట్లోవుంది. భార్యను విడచి ఒకదినంకూడా గడపలేని లంపటుఁడు-తులసి-ఆ వానలో ఊరినుండి పరుగెత్తుకొని వచ్చి తలుపు తట్టినాఁడు. ఆమె వాకిలి తీసింది. అతణ్ణి చూస్తూనే ఆ వీరనారీమణి హృదయంలో వేయిపాములు సరసరలాడినాయి. అంతకుముందు హృదయంలో దాగి లజ్జాధఃకృతాలైన భావాలన్నీ-వేడిగా వాడిగా తరుముకొని వచ్చినాయి.)*

ఎవరయ్య వీరు ! శాస్త్ర
ప్రవణులౌ ! యొకదినపు విరహభరమునకే మే
ర విడచి పరుగిడినారట !
శివ శివ ! యనుకొన్న సిగ్గుచేటగునాకున్.

ఎన్ని దినాలు పాఠ మొనరించితి రొజ్జలయొద్ద, వేదపుం
బన్నము లక్ష దర్పదమనైక పరాయణసూత్రపంక్తి, మా
కన్నుల నీలికాటుకల కాంతులు పారినయంత-మాయమై
చన్నవిదేమి ! నేర్చినవి చాలవొ ! యాత్మకు శక్తినీయఁగన్.

పూరుషులన్నఁ బౌరుషపు ముద్దలు, భీరులు నారు లంచు, నే
మో - రచియించినారు మన పూర్వులు పొత్తములందు-నాటియా
భీరత గొడ్డువోయినదొ ! వేదశిఖా పరినిష్ఠితుల్మహో
దారులు మీర లొక్క వనితామణి కింతగఁ దాల్మివీడుటే !

సరసములైన యాయుపనిషత్తుల తేనెలకన్న, హోస సుం
దర వరవర్ణినీ నవసుధాధరము ల్రుచియేమొ ! కానిచో
పరమ గభీర తత్త్వచయపారగ బుద్ధులు -యోగిపుంగవుల్
వరవుడ మోయనేల మదిరాక్షుల నూపురహుంకృతాళికిన్.

అవునోయీ! పఠియించి త్రేన్చినదెగా యధ్యాస భాష్యంబు; నీ
భువి సర్వంబును గల్లవాదుగదరా ! పుండ్రేక్షు కోదండ మ
ధ్యవినిస్సారిత బాణజాతమది తథ్యంబంచు బోధించెనో !
చివురుంబోడుల ప్రేమ సత్యమని సంశిక్షించెనో వ్యాకృతుల్.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Padhyamu+Sakshatkaramu**

* * *